# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :166 ఎడిటర్ వి.శ్రీనివాసరావు ఆదివారం సెప్టెంబర్ 07 2025


## ట్రంప్ స్నేహభావానికి మేం కట్టుబడి ఉన్నాం - ప్రధాని మోదీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం స్పందించారు. ట్రంప్ స్నేహపూర్వక భావనలను తాను పూర్తిగా గౌరవిస్తానని, వాటికి కట్టుబడి ఉంటానని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల భారత్–అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల అధినేతల మధ్య ఈ ఆసక్తికర సంభాషణ



చోటుచేసుకుంది."అధ్యక్షుడు ట్రంప్ మా సంబంధాలపై చేసిన సానుకూల వ్యాఖ్యలను, ఆయన స్నేహభావనను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వాటికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. భారత్, అమెరికా మధ్య ఎంతో సానుకూలమైన, భవిష్యత్ ప్రణాళికలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.అంతకుముందు శుక్రవారం డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తనకు ఎప్పటికీ స్నేహితుడేనని, ఇరు దేశాల మధ్య చాలా ప్రత్యేకమైన బంధం ఉందని అన్నారు. అయితే, అదే సమయంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "మోదీ గొప్ప ప్రధానమంత్రి. మేం ఎప్పుడూ స్నేహితులమే. కానీ, ప్రస్తుత తరుణంలో ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా మధ్య అప్పుడప్పుడు కొన్ని సమస్యలు వస్తుంటాయి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు బాగానే సాగుతున్నాయని కూడా ఆయన తెలిపారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఇటీవల ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ద్వితీయ శ్రేణి టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ కొత్త జాబితా ప్రకారం, బ్రెజిల్ తర్వాత భారత ఎగుమతులపైనే అమెరికా అత్యధికంగా 50 శాతానికి పైగా సుంకాలు విధించింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది.ఈ పరిణామాల మధ్యే చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో ఆయన ఎంతో స్నేహపూర్వకంగా కనిపించారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్న చిత్రాలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలతో మోదీ తన ఐక్యతను ప్రదర్శించారని విశ్లేషకులు భావిస్తున్నారు.కొన్ని రోజుల క్రితం, "అమెరికా... భారత్‌ను చైనాకు కోల్పోయింది" అని ట్రంప్ విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆ తర్వాత తన వ్యాఖ్యలను ఆయనే సరిదిద్దుకున్నారు. "భారత్ రష్యా నుంచి అంత పెద్ద మొత్తంలో చమురు కొనడం నన్ను నిరాశపరిచింది. ఈ విషయాన్ని వాళ్లకు తెలియజేశాను. అందుకే భారీగా 50 శాతం టారిఫ్ విధించాం. ప్రధాని మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి" అని మీడియాకు వివరణ ఇచ్చారు

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు..

### ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో



ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి.అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.

## అసెంబ్లీకి రాకపోతే ఉప ఎన్నికలే:

### జగన్ కు రఘురామకృష్ణరాజు హెచ్చరిక

ప్రతిపక్ష హోదా దక్కలేదనే కారణంతో వైసీపీ శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే, వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా, ప్రతిపక్ష హోదా కోసం జగన్ ఒక చంటి పిల్లాడిలా మారాం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు."అసెంబ్లీ నిబంధనల ప్రకారం 10 శాతం, అంటే కనీసం 18 స్థానాలు గెలిచిన పార్టీకే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. ఈ సాధారణ విషయం తెలిసినప్పటికీ జగన్ అనవసరంగా పట్టుబడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. చట్టసభలకు వరుసగా 60 రోజుల పాటు సభ్యులు గైర్హాజరైతే, వారి సభ్యత్వం వాటంతటఅదే రద్దవుతుందనే నిబంధనను ఆయన గుర్తుచేశారు.తాను డిప్యూటీ స్పీకర్‌గా, వైసీపీ సభ్యులు సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. "వారు సభకు రాకుండా, ఉప ఎన్నికలనే కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. అదే వారి ఉద్దేశమైతే మేం చేయగలిగిందేమీ లేదు. పులివెందులకు ఉప ఎన్నిక ఖాయం" అని రఘురామకృష్ణరాజు అన్నారు. వారి నిర్ణయం వల్ల పులివెందుల వంటి నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా సూచించారు

## మరో ఆందోళనకు సిద్ధమైన వైసీపీ.. 9న అన్నదాత పోరు

### -యూరియా కొరత, రైతుల సమస్యలపై నిరసనలకు పిలుపు

### -ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత ఆందోళనలు

### -ప్రభుత్వ వైఫల్యం వల్లే ఎరువుల కొరత అన్న సజ్జ



రాష్ట్రంలో యూరియా కొరత, రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ ఆందోళనకు సిద్ధమైంది. 'అన్నదాత పోరు' పేరిట ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పలువురు ముఖ్య నేతలతో కలిసి నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రైతులను పూర్తిగా గాలికొదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. జగన్ హయాంలో రైతులకు అందించిన ప్రయోజనాలను ఈ ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆరోపించారు.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎరువుల కొరతను సృష్టిస్తోందని సజ్జల ఆరోపించారు. "కొరత లేదని చెబుతూనే రైతులను క్యూ లైన్లలో గంటల తరబడి నిలబెడుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఎరువులను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ మాఫియాను నడిపిస్తున్నారు" అని ఆయన విమర్శించారు. తమ సమస్యలపై ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై కూడా సజ్జల మండిపడ్డారు. "యూరియా వాడితే కేన్సర్ వస్తుందంటూ రైతులను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. సంక్షోభం సృష్టించి లబ్ధి పొందడమే చంద్రబాబుకు తెలుసు" అంటూ సజ్జల ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 9న తలపెట్టిన 'అన్నదాత పోరు'ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సజ్జలతో పాటు పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంపీ నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ హామీని నిలబెట్టుకోలేకపోయా:

### ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

తాను ఇచ్చిన ఒక కీలక ఎన్నికల హామీని నెరవేర్చడంలో విఫలమయ్యానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా అంగీకరించారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపలేకపోయానని, అది తాను ఎదుర్కొన్న సమస్యల్లోకెల్లా అత్యంత కఠినమైనదని ఆయన పేర్కొన్నారు.వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో కాంగ్రెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన విందు సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తనకు సత్సంబంధాలు ఉండటం వల్ల ఈ యుద్ధాన్ని చాలా సులభంగా ఆపగలనని మొదట భావించానని, కానీ అది జరగలేదని అన్నారు. "నేను ఎన్నో యుద్ధాలను ఆపాను. కానీ అన్నింటికంటే సులభం అనుకున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధమే అత్యంత కఠినమైనదిగా మిగిలిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు.తాను అధికారంలోకి వచ్చాక ఏడు సుదీర్ఘ యుద్ధాలను ఆపానని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న కొన్ని అంతర్జాతీయ వివాదాలను కేవలం గంటల వ్యవధిలోనే పరిష్కరించగలిగానని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. కానీ ఉక్రెయిన్ విషయంలో మాత్రం ఆశించిన ఫలితం రాలేదని వివరించారు.గత ఏడు నెలల కాలంలో తాను చేసినంతగా ఎవరూ చేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. 31 ఏళ్లుగా కొనసాగుతున్న ఒక ఘర్షణ ముగియడం అసాధ్యమని అందరూ భావించారని, కానీ తాను రెండు గంటల్లో ముగించానని అన్నారు.కాగా, తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే కేవలం 24 గంటల్లోనే రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ట్రంప్ తన ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, అధికారం చేపట్టినా ఈ విషయంలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. ఇటీవలే ఆగస్టులో చరిత్రాత్మక అలస్కా సదస్సులో ఇరు పక్షాలతో చర్చలు జరిపినా, ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోవడం గమనార్హం.



## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు:

### - నిమ్మల రామానాయుడు

### -యువతలోని సృజనను షార్ట్ ఫిల్మ్‌లు వెలికి తీస్తున్నాయన్న నిమ్మల

### -లఘు చిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తున్నాయని వ్యాఖ్య

చేతిలో స్మార్ట్‌ఫోన్ వచ్చిన తర్వాత షార్ట్ ఫిల్మ్‌లకు విపరీతమైన ఆదరణ పెరిగిందని, అవి నేటి యువతలోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈరోజు పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వస్తోందన్నారు. కేవలం వినోదం పంచడమే కాకుండా, సమాజంలో బాధ్యతను గుర్తుచేసే ఎన్నో మంచి లఘు చిత్రాలు వస్తున్నాయని ప్రశంసించారు. షార్ట్ ఫిల్మ్‌లు కొత్త దర్శకులు, నటీనటులకు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించడానికి ఒక మంచి వేదికగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పాలకొల్లు అందించిన



సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. దిగ్గజ దర్శకులు దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ మొదలుకొని ప్రముఖ నటులు అల్లు రామలింగయ్య, గీత రచయిత అనంత శ్రీరామ్, దర్శకుడు రేలంగి నరసింహారావు వంటి ఎందరో గొప్ప కళాకారులు ఈ గడ్డ నుంచే వచ్చారని ఆయన పేర్కొన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు.

# విధులను బహిష్కరించిన సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 7 (శుభోదయం న్యూస్) : పట్టణంలోని సచివాలయ ఉద్యోగులు మూకు ఉమ్మడిగా విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలిపారు సందర్భంగా సచివాలయం ఉద్యోగులు మాట్లాడుతూ,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌర సమస్యకు కారణం అవుతున్న వాలంటీర్విధులనుబహిష్కరిస్తున్నాంఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయఉద్యోగులఐక్యవేదికగ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అధికారికంగా విడుదల చేసిన ఆదేశాలకు సంభందించి ఆవేదన వ్యక్తం చేస్తూ ఐక్యవేదిక ద్రుష్టికి ఉద్యోగుల మనోగతం సామాజిక మాద్యమాల ద్వారా చరవాణి ద్వారా తెలియజేశారు. క్రమంలో తక్షణం స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ గూగుల్ మీట్ ద్వారా అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని దాదాపుగా గంటన్నర పాటు చర్చించిన అనంతరం ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీ డబ్ల్యూ ఎస్సీ జేఏసీముందుకు వెళ్ళాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

ఇదే సందర్భంలో ఉద్యోగుల బాధను పలుమార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో పాటు రోజు రోజుకూ,ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని మరింత దిగజారుస్తూ,రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణ వాయువు లాంటి సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా,గతంలో వాలంటీర్లు ఒక క్లస్టర్ కు పరిమితమై నిర్వహించిన విధులను సచివాలయ ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్ల కు మ్యాప్ చేసి బలవంతంగా ఇంటింటికీ తిరిగే విధులు అప్పగిస్తున్న తీరుకునిరసనగా,న వాట్సాప్ సర్వీస్ కు సంభందించి అవగాహనా ప్రతీ ఇంటికి బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కాని ఆదేశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న



గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల మనోజ్ఞ మేరకు ఐక్యవేదిక తరపునపిలుపునిస్తున్నాం.ఆత్మ గౌరవ సమస్యతో కొట్టు మిట్టాడుతూ,గత్యంతరం లేని పరిస్థితిలో లక్షా పాతిక వేలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల మనోవేదన,అరణ్య రోదనల నేపథ్యంలో ఉద్యోగుల బాధ ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని రావాలనే ఏకైక ఉద్దేశంతో మాత్రమే నిరసన తెలియజేస్తున్నాగ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలి. వాట్సాప్ సర్వీస్ రిజిస్ట్రేషన్ విధులు ముకుమ్మడిగా బహిష్కరించాలి.

# తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డేకు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు హాజరవ్వాలి

### - కలెక్టర్ ఆదేశించారాని తెలిపిన తాసిల్దార్ రమాదేవి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 7 (శుభోదయం న్యూస్): ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నుతాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తామని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశాలు తమకు అందాయని తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు శనివారం ఆమె విలేకరుల సమావేశంలో ఆమె విషయాన్ని వెల్లడించారు కాగా కాగా కుల ధ్రువీకరణ పత్రాలు ఆయా సచివాలయంలో ప్రభుత్వం ఉంచిందని గుంతకల్ అర్బన్ నుంచి 23,326 రూరల్ నుంచి 7.870 కుల ధ్రువీకరణ పత్రాలు ఆయా సచివాలయంలో ఉన్నాయని అభ్యర్థులు తాసిల్దార్ కార్యాలయానికి రాకుండానే సచివాలయంలో తమ హక్కుల దృవీకరణ పత్రాలను తీసుకోవచ్చున్నారు వీఆర్వోలను సంప్రదించాలని ఆమె సూచించారు.

# జూనియర్ లెక్చరర్ సంతోష్ కుమార్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 7 (శుభోదయం న్యూస్): జూనియర్ లెక్చరర్ సంతోష్ కుమార్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు పొందారు ఈ మేరకు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నత విద్యాశాఖ మంత్రి లోకేష్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు కాగా సంతోష్ కుమార్ కర్నూలు జిల్లా కౌతాళంలో జువాలజీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు ఎవద్రావడంతో కళాశాల అధ్యాపక బృందము విద్యార్థులు తోపాటు ఆయన మిత్రబృందం కూడా ఆయన అభినందించారు రాబోయే రోజుల్లో జాతీయ ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎన్నిక



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ తాలూకాలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పని చేస్తున్న తుపాకుల శ్రీనివాసులు జెడ్ పి హెచ్ ఎస్ టేకురుపేట ఎం అంకయ్య తిమ్మరాజు పల్లి ఎంపీపీ స్కూల్ బి పరిమళ జ్యోతి ఎంపీ యుపిఎస్ రెడ్డి కొట్టాల హెచ్ రవి కుమార్ జడ్పీహెచ్ఎస్ పలుగురాళ్లపల్లెలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కార్ ల తో సత్కరిస్తామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు వీరు నలుగురు కూడా సమయాన్ని తెలివితేటలను పణంగా పెట్టి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేస్తున్నందుకు పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా తాలూకాలోనే కాదు రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ఉద్యోగాన్ని ఉద్యోగంగా చూడకుండా సేవా భావంతో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఇదే విధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ గురుబ్రహ్మ పురస్కారాలు అందించడం జరుగుతుందని కూడా తెలిపారు ఉపాధ్యాయులకే కాకుండా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వ్యాసరచన పోటీలలో మరియు వకృత్వపు పోటీలలో పాల్గొనే వారి కి కూడా పురస్కారాలు అందించడానికి ముందున్నామని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు

# డైరెక్టర్ ను సన్మానించిన జనసేన నాయకులు తుడుమెళ్ళ మురళి కృష్ణ....

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి పండిట్ మల్హోత్రా గారికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్ గా ఎంపిక అయిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఇంకా మంచి మంచి పదవులు రావాలని శుభాకాంక్షలు తెలపడం జరిగినది





# కళారాధన కళా సేవలు నంద్యాలకు గొప్ప వరం : రామచంద్రరావు

నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మాతృ భూమికి కళార్చనలో భాగంగా శనివారం స్థానిక ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ లో సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాలలో శాస్త్రీయ,జానపద సోలో, బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ కళారాధన కళా సేవలు నంద్యాలకు గొప్ప వరం అన్నారు. నంద్యాల కళా వైభవాన్ని దేశవ్యాప్తం చేసిన ఘనత కళారాధనకు చెందుతుందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ పాల్గొన్నారు.ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. రెండు వందల మంది పైగా నంద్యాల,ఆదోని ,కర్నూలు,అనంతపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాలల శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. సాంప్రదాయ శాస్త్రీయ నృత్య దుస్తులలో కూచిపూడి,భరతనాట్యం రీతులలో, చక్కటి హావభావాలతో, ముద్రలతో నృత్యాలు ప్రదర్శించి విశేష ప్రతిభ కనబరిచారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు 10 గంటల పాటు నిరవధికంగా కొనసాగిన నృత్య పోటీలు అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, కార్యాలయ కార్యదర్శులు మధు, వెంకటేశ్వర్లు, సూర్య , ఇస్మాయిల్ పర్యవేక్షించారు.

# మండల సమస్యలపై సీఎంతో కలిసిన టిడిపి మండల నాయకులు నాయకులు, దారపునేని రాజేష్ నాయుడు, నాగ ముని రెడ్డి

సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం, రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి జగన్మోహన్ రాజు, ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారితో సిద్ధవటం మండల నాయకులు. రాజా నాయుడు ( డి రాజేష్ నాయుడు ) నాగ ముని రెడ్డి మండల సమస్యలపై ముఖ్యమంత్రితో కలిశారు, ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గం టిడిపి పార్లమెంటు ఇంచార్జి నాగ మునిరెడ్డి మండల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు, మండలంలోని తక్కువలు కడపయపల్లి, లింగంపల్లి,గ్రామాలలో ఉన్న పెన్నా పరివాహక ప్రాంతంలోని పంట భూములు



పెన్నా నదికి నీరు వచ్చినప్పుడల్లా ప్రవాహంతో కూతకు గురవుతున్నాయన్నారు. భూములు నష్టపోకుండా ఉండేందుకు మూడు గ్రామాల రైతుల భూములకు రక్షణ గోడ నిర్మాణానికి ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశామన్నారు, ముఖ్యమంత్రి రైతులపై నిగా పెట్టి వారిని ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట యువ నాయకులు రాజా నాయుడు, నాగ ముని రెడ్డి పాల్గొన్నారు.

# నేడు అన్నదాత పోరు గోడపత్రికల ఆవిష్కరణకు భారీగా తరలిరండి

### -వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 7 (శుభోదయం న్యూస్): అన్నదాత పోరు గోడపత్రికలను ఆదివారం వైసీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి విడుదల చేస్తున్నట్లు ఈ కార్యక్రమానికి రైతు సోదరులు.వైసీపీ కార్యకర్తలు నాయకులు భారీగా తరలిరావాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు ప్రభుత్వం అన్నదాతల పట్ల చేస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండ కట్టేందుకు జగనన్న అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# యర్రగొండపాలెం యంఇఓకు సన్మానం

ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం యంఈఓ ఆంజనేయులు ఉత్తమ యంఈఓ గా టీచర్స్ డే సందర్భంగా ఒంగోలులో జరిగిన కార్యాక్రమంలో ఉత్తమ యంఈఓ గా ఎన్నిక కావాడం తెలిసిందే , అందులో భాగంగ యర్రగొండపాలెం పట్టణంలో వికాశ్ విధ్యాసంస్ధల అధిపతి కోటీరెడ్డి తన సిబ్బందితో కలిసి రాళ్ళవాగు సింగుమిల్లు వద్ద ఉన్న తమ వికాశ్ స్కూలు క్యాంపసు ఆవరణ సన్మాన కార్యాక్రమం



గావించారు. ఈ సందర్భంగా యంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ వికాస్ పబ్లిక్ స్కూలు నిర్వహించే కోటిరెడ్డి విద్యార్ధులను తోటి ఉపాధ్యాయులను కుటుంబ సభ్యులు గా భావించి అందరితో ప్రేమానురాగాలతో వివాదరహితంగా వుండటం మార్గదర్శకమన్నారు.సమయపాలన అంకిత భావం తో విద్యార్ధుల శ్రేయస్సే ప్రధమ కర్తవ్యంగా భావించే కోటిరెడ్డి మంచి వ్యక్తి అని కొనియాడారు. వికాస్ స్కూలు అధిపతి కోటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నిరోజులు పనిచేసినా ఎలా పనిచేశామన్నదే గుర్తిస్తారనీ , ఎక్కడ విధులు నిర్వహించినా మంచి పేరు తెచ్చుకోవటం యంఈఓ ఆంజనేయులు గారికే చెల్లిందని తెలిపారు ... ఈ కార్యాక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# 70 వేలు పలికిన కమ్మపాలెం వినాయకుని లడ్డూ




సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గతి పది రోజులుగా పూజలు అందుకున్న బుజ్జి గణపయ్య లడ్డు వేలంపాట శనివారం కమ్మ పాలెం గ్రామంలో నిర్వహించారు గ్రామానికి చెందిన వేలూరి వెంకటసుబ్బయ్య నాయుడు, హెచ్చిదారుడుగా ఐదు కిలోల లడ్డును 70 వేలకు వేలంపాట దక్కించుకున్నాడు. వేలంపాటకు మునుపు యువ నాయకులు దారపునేని రాజా నాయుడు ఆధ్వర్యంలో భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ మండల అధ్యక్షులు దారపునేని శ్రీరాములు నాయుడు, హాజరయ్యారు,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత రాజనాయుడు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు సన్మానం

సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిద్ధవటం మండలంలోని ఐసిడిఎస్ భాకరాపేట సెక్టారులో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు శనివారం హ్యాపీ కిడ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 20 మంది అంగన్వాడీ కార్యకర్తలకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హ్యాపీ కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యసిస్తారన్నారు.మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే చిన్నారులకు అక్షరాభ్యాసం ప్రారంభమవుతుందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జొన్నాదుల శ్రీరాములు, ఉపాధ్యాయురాలు శ్రీదేవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# పరిష్కారం కానీ భూవివాదం

## నిర్వాసితులు- స్థానిక గిరిజనుల మధ్య ఘర్షణ- పోలీసుల రంగ ప్రవేశం



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): మండలంలో పి.అంకంపాలెం పంచాయతీ పి.నారాయణపురం రెవెన్యూ పరిధిలో శనివారం పోలవరం నిర్వాసితులు-స్థానిక గిరిజనుల మధ్య భూ వివాదం జరిగింది. వివరాలు ప్రకారం పి.నారాయణపురంలో సర్వే నెం:179, 182 లలో కొరుటూరు, టేకూరు, గాజులు గొంది నిర్వాసితులకు భూమికి భూమి ప్రభుత్వం కేటాయించింది. దీంట్లో 17 ఎకరాల్లో ఉన్నా పామాయిల్ పంటను స్థానిక గిరిజనులు తరలించే క్రమంలో ఇరు వర్గాల మధ్య వివాదంచోటుచేసుకుంది. నరికిన పామాయిల్ పంటను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసిత గిరిజనులు మాట్లాడుతూ 2019 నుండి ప్రభుత్వం భూమికి భూమి కేటాయించడంతో తామే సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రతిసారి ఇక్కడి గిరిజనులు తమకు అడ్డు పడుతున్నారని వాపోయారు. సర్వం వదులుకొని పోలవరం ప్రాజెక్టు కోసం తమ భూములు త్యాగం చేస్తే ఇక్కడ తమకు కేటాయించిన భూములను గిరిజనులు సాగు చేసుకోనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాల్లో ఉన్న భూములను తమకు ఎందుకు కేటాయించారని ప్రభుత్వాన్ని నిలదీశారు. సంవత్సరాలు తరబడి వివాదం ఇలానే నడుస్తుందని, నిర్వాసితుల గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు.ఇదిలా ఉంటే స్థానిక గిరిజనులు మాట్లాడుతూ ఈ భూమి 1/70 ప్రకారం తమకే చెందుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణ ఏర్పడింది. ఈ క్రమంలో జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ ఐ వాసం క్రాంతి కుమార్ ఇరు వర్గాలతో మాట్లాడి రికార్డు ఎవరికి అనుకూలంగా ఉంటే వారికే న్యాయం చేస్తామని తెలపడంతో ఇరు వర్గాలు విరమించుకున్నారు.

## పోతనపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ



చాట్రాయి మండలం – రిపోర్టర్ చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): పోతనపల్లి టీడీపీ గ్రామ అధ్యక్షులు ధరావతు. భాస్కరరావు అద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ లీడర్ కోసరాజు. అబ్బులు చౌదరి , మండల ఎస్టి సెల్ అధ్యక్షులు లావురి.వెంకటేశ్వరరావు, గ్రామ టీడీపి కార్యనిర్వాహణ కార్యదర్సులు తుమ్మలపల్లి. సుధాకరరావు ,బాణావాతు. కృష్ణ ప్రసాద్ , కన్నెగంటి. శంకరరావు ,తేళ్ళూరి రాఘవేంద్రరావు ,సచివాలయ సిబ్బంది ,డీలర్ ధరావతు.రామయ్య ఇంకా గ్రామ ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సుధాకర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలకు ప్రతి సంక్షేమ పథకం అందుతుందని సంక్షేమం పుట్టిందే తెలుగుదేశం ప్రభుత్వంలో అని ప్రజలు ఎవరు కూడా ప్రతిపక్షం హొదా లేని వైసిపి మాటలు నమ్మి మోసపోవద్దని గ్రామ ప్రజలుకు హితవు పలికారు కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్నిఈ స్మార్ట్ కార్డు విధానం ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని కూటమి ప్రభుత్వాన్ని కొనియాడారు.



## బొల్లా నరసింహారావుకు అభినందనలు తెలిపిన మల్లెల బ్రహ్మయ్య, ఆవుల రవణమ్మ

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు మండల నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బొల్లా నరసింహారావుకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు మల్లెల బ్రహ్మయ్య మరియు ఆవుల రవణమ్మ. వారు మాట్లాడుతూ టిడిపి మరింత బలోపేతం అవుతుందని తండ్రికి తగ్గ తనయుడు బొల్లా నరసింహారావు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండ్ల మల్లికార్జున తిరగల దిన్నె టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో వ్యర్థాలు తొలగించండి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పట్టణంలో స్థానికంగా 14వ వార్డులో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురికినీరు వెళ్లడానికి వీలు లేకుండా అస్తవ్యస్తంగా తయారయ్యింది.దీని ద్వారా అక్కడ దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలకి గురవుతున్నారు. మున్సిపల్ కార్మికులు వారానికి ఒకసారి ఇక్కడ వ్యర్థాలను తొలగించేవారు.అయితే గడిచిన రెండు వారాలుగా అటువైపుగా ఎందుకో కన్నెత్తి చూడలేదు.ఇక్కడ పక్కనే 15వ వార్డు కాలువ కూడా లింకు ఉన్నది. అక్కడ కాలువల పైన మెట్లు కట్టి నీరు ప్రవహించడానికి వీలు లేకుండా అక్కడ నివసిస్తున్న ప్రజలు కాలువల్లోకి లెట్రిన్ పైపులను వదలడంతో అక్కడ ఉన్న ప్రజలు అటుగా పోయే వారు దుర్గంధం వేదజల్లుతుండడంతో ముక్కులు మూసుకుంటున్నారు.అంతేకాకుండా ఇక్కడ మున్సిపల్ కాంప్లెక్స్ ముందున్న కాలువల్లో అక్కడ ఉన్న దుకాణదారులు వారికి సంబంధించిన వ్యర్థాలను కూడా అదే కాలువలో వేస్తుండడంతో నీరు ప్రవహించడానికి వీలు లేకుండా పోతుంది. గడిచిన కొద్దికాలంలో ఇక్కడున్న కాలువలకు జల్లెడను ఏర్పాటు చేసి ఉన్నారు.ఈ జల్లెడ ఏర్పాటు చేయడం ద్వారా మురికి కాలంలో ప్రవహించే వ్యర్థాలు అక్కడ తగులుకొని ఉండటంతో మున్సిపల్ కార్మికులు తొలగించడానికి ఈజీగా వీలుండేది.2014/15 సంవత్సరంలో అప్పుడు సిమెంట్ రోడ్డు కొత్తగా వేస్తుండడంతో ఇక్కడ ఈ కాలువల కొన్న జల్లెడలను తొలగించారు.మరలా దానిని ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ సమస్య తలెత్తుతోంది. కొత్తగాబాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ దీనిపై స్పందించాల్సి ఉంది.

## ట్రంప్ పట్ల మోడీ మెతక వైఖరి వీడాలి




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): అమెరికా సుంకాల పట్ల మోడీ మెతక వైఖరి వీడాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి స్పష్టం చేశారు. అదానీ అవసరాల కోసం కాకుండా దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు జరగాలని డిమాండ్ చేశారు. స్థానిక పెండ్లిమండపం వద్ద శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో భారత్ పై ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ట్రంప్ భారత్ పై విధించిన 50 శాతం సుంకాల వల్ల టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు.దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయనీ, ఏటా సుమారు రూ.2 వేల కోట్ల డాలర్ల విలువైన వ్యాపారం జరుగుతున్నట్లు గుర్తు చేశారు. రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని వాపోయారు.అలాగే గార్మెంట్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులకు ఉపాధిక గండం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో రకాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయమని విమర్శించారు.మన దేశ ప్రయోజనాలు,సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు.సిపిఐ నేతలు కత్తి రవి, మల్లికార్జున్, సీపీఎం నేతలు వేణు, కుమార్, రాపూరు సుబ్రమణ్యం, గురునాధం, అన్వర్ బాషా, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు




## ముత్యాల వర్తకుల అన్నప్రసాద వితరణ కార్యక్రమం

సి ఎస్ పురం మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లి గ్రామం నకు చెందిన ముత్యాల వర్తకులు హైదరాబాదులోని ఉప్పుగూడలో వినాయక చవితి పండుగ సందర్భంగా ముత్యాల వర్తకులు భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు వినాయకుడి మండపం వద్ద గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, ఆ ప్రాంతంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ముత్యాల వర్తకులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయడం ఆనందంగా భావిస్తున్నాం. ఇది మన సంప్రదాయంలో భాగమై, ఆధ్యాత్మిక తృప్తి కలిగించే కార్యక్రమమని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పెద్దలు, యువత, మహిళలు కలసి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడంతో వేడుక ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ముత్యాల వర్తకులు కొట్టే నారాయణ, పిడుగు సత్యం, కదిరి శివ, సుంకరి ప్రకాశం, కొట్టే కృష్ణ, మద్దుల మాధవ, నారాయణ, రాయలసీమ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బూరి రమేష్ కు అభినందనలు తెలిపిన షేక్ బడే నాయబ్ రసూల్



సి ఎస్ పురం, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో ఇటీవల సీఎస్ పురం మండల టిడిపి అధ్యక్షుడిగా బొబ్బూరి రమేష్ ఎన్నికైన సందర్భంగా మండల టిడిపి నాయకుడు షేక్ బడే నాయబ్ రసూల్(చంద్రపూర్, మహారాష్ట్ర) అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ పట్ల బొబ్బూరి రమేష్ ఉన్న అంకితభావం, నాయకత్వ నైపుణ్యం మండల స్థాయి కార్యకర్తలకు ప్రేరణగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న నాయకులను ప్రోత్సహించడం ద్వారా రాబోయే రోజుల్లో టిడిపి కార్యకలాపాలు మరింత ఉత్సాహవంతంగా ముందుకు సాగుతాయని అన్నారు.నూతన మండల అధ్యక్షుడి పదవిలో బొబ్బూరి రమేష్ విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ, పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై పనిచేయాలని నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు

## నిస్వార్థంగా పార్టీలో పని చేయండి

### - పదవి దానంతట అదే వస్తుంది



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ) : నిస్వార్థంగా పార్టీలో పని చేయండి– పదవి దానంతట అదే వస్తుంది అని సూచించిన శాసన సభ్యులు.ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను, ఈరోజు శాసన సభ్యుల వారిని ఆయన క్యాంపు కార్యలయం,చింతలపూడిలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు, శాసన సభ్యులు మాట్లాడుతూ...పార్టీ కి నిస్వార్థం గా పని చేస్తే ఎప్పటికైనా పార్టీ గుర్తింపు వస్తది, తద్వారా నామినేటెడ్ పదవులు వరిస్తాయి, ఇప్పుడు ఇంకా భాద్యతలు పెరుగుతాయి, భాద్యత గా చేయండి, అని తెలియజేసారు,పల్లి శ్రీను మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఇంతటి మంచి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , నాకెంతో ఇష్టమైన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని పలికారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘణనాధుని ఊరేగింపు కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలంలోని కాపుల బజార్లో ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమం లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు. ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బిజెపి నాయకులు కోల ధర్మరాజు, కోలా లక్ష్మణ్, జనసేన నాయకులు కోల మధు, పాలోజి దుర్గా ప్రసాద్, నారగాని నరేంద్ర, చామన శేఖర్, కొట్టే శాంతి కుమార్, అనిల్, సురేష్, మురారి రాజేష్ స్థానిక ప్రజలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ధార వీరభద్రరావు కుటుంబాన్ని పరామర్శించిన- పోలవరం మ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్):జీలుగుమిల్లి మండల కేంద్రానికి చెందిన దార వీరభద్రరావు ఇటీవలే మృతి చెందగా, శనివారం ఆయన నివాసనికి వెళ్ళి వారి కుటుంబాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, వారి దుఃఖ సమయంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, “కుటుంబ పెద్ద ను కోల్పోవడం కుటుంబానికి ఎప్పటికీ నిండని లోటు. ఈ బాధలో మీకు తోడుగా నిలిచి సహాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా కుటుంబానికి అందాల్సిన సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కక్కిరాల ఉపేంద్ర, కక్కిరాల శ్రీనివాస్, కక్కిరాల జగదీష్‌తో పాటు కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు ఉన్నారు.



## మండల అధ్యక్షునిగా ఎన్నికైన బొల్లా నరసింహారావు అభినందనలు తెలిపిన.. సిద్ధమూర్తి లక్ష్మీరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావు ఇన్నిమెర్ల సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీరెడ్డి మరియు టిడిపి నాయకులు బొమ్మన శ్రీనివాసులు ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ బొల్ల నరసింహారావు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సారథ్యంలో టిడిపి అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్నిమెర్ల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర ముక్కు నరసింహారెడ్డి సారధ్యంలో ఇద్దర నరసింహుల ఆధ్వర్యంలో మండల మరియు పట్టణం అభివృద్ధి సాధ్యం



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నూతనముగా ఎన్నికైన పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావును శనివారం మహాలక్ష్మి డైరీ ఆవరణంలో పామూరు పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు శాలువాతో ఘనంగా సత్కరించారు ఇద్దరు నరసింహులు కలయికతో పామూరు పట్టణం మరియు మండలం అభివృద్ధి సాధ్యమని పలువురు చర్చించుకోవడం దిన దిన అభివృద్ధితో వారి ఇద్దరూ సారథ్యంతో ముందుకు సాగుతూ పట్టణ మరియు మండలం అభివృద్ధి చెందుతుందని ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అడుగుజాడలలో వారు నడుస్తారని పలువురు ఆకాంక్షించారు

# గిరిజన గ్రామాన్ని గ్రామ కంఠంగా మార్చాలని వినతిపత్రం

బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం బోగోలు గ్రామ పంచాయతీ పరిధిలోని రామాపురంగ్రామాన్ని గ్రామకంఠంగామార్చాలని ఆల్ ఇండియా ఎరుకులహక్కుల పోరాటసమితి జిల్లాప్రధాన కార్యదర్శి కావాటిశ్రీనివాసులు ఆధ్వర్యంలోప్రత్యేకగిరిజన భూసమస్యలపరిష్కారవేదికలో కావలిరెవెన్యూడివిజనల్ అధికారి వంశీకృష్ణకు రామాపురంగ్రామస్తులుశనివారం వినతిపత్రం సమర్పించారు. 571సర్వేనెంబరులో 40 సంవత్సరాలక్రితం స్థానికరెవెన్యూ అధికారులుఅప్పటిజిల్లాకలెక్టరుఆదేశాలమేరకు లేఅవుట్ వేసి గిరిజనులకుపట్టాలుమంజూరు చేయడంజరిగిందన్నారు. అనంతరం ఆస్థలాలలో పక్కాగృహాలునిర్మించడం, కరెంటు వసతి, తాగునీరువంటిమౌలిక సదుపాయాలుకల్పించారన్నారు. గృహాలన్నిటినిగ్రామపంచాయతీ రికార్డులలోనమోదుచేసి ఇంటిపన్ను, నీటిపన్ను, కరెంటుబిల్లువగైరాలువసూలు చేస్తున్నారన్నారు. అయితేసదరు గిరిజనగ్రామాన్నిఇప్పటికీకూడా రెవెన్యూరికార్డులలో డొంకపోరంబోకుగా చూపుతున్నారని,తద్వారా నిరుపేదగిరిజనులుతీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణం రెవెన్యూరికార్డులనుసరిచేసి సదరుసర్వేనెంబర్ లోని భూములను గ్రామకంఠంగా మార్చాలనివారు డిమాండ్ చేశారు.సానుకుంగాస్పంధించిన ఆడిఓతాసీల్దారుద్వారాసమస్యనుపరిష్కరిస్తానని హామీఇచ్చారన్నారు.





## నరసింహారావుకు శుభాకాంక్షలు తెలియజేసిన షేక్ హాజీ గౌస్

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆశీస్సులతో నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్ల నరసింహారావుకు ఘనంగా శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్ ఈ కార్యక్రమంలో ఖాదర్ భాషా, ఖాదర్ మహమ్మదీన్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావుకు శుభాకాంక్షలు తెలియజేసిన....అంచూరి వెంకట రెడ్డి, పాలపర్తి రమణయ్య



పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులకు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావు శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి మరియు పాలపర్తి రమణయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పట్ల బొల్లా నరసింహారావు ఉన్న అంకితభావం నాయకత్వం నైపుణ్యం మండలస్థాయి కార్యకర్తలకు ప్రేరేపణగా ఉంటుందని పేర్కొన్నారు ఆయన ఆధ్వర్యంలో టిడిపి మరింత బలవపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓగూరి నరసింహారావు, ఎద్దుల శివ, ఓగురి ఏడుకొండలు, చిన్న హజ్రత్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ధ్వజమెత్తిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినటువంటి సర్వసభ సమావేశంలో పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఆయన అధికారులతో మాట్లాడుతూ పలు విద్య రెవిన్యూ ఉపాధి హామీ పథకం పశు సమృద్ధిగా శాఖల సమస్యలను పరిష్కారం దిశగా అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, వార్డ్ నెంబర్లు, ఎంపీటీసీలు మరియు సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# డయేరియా బాధితులకు పోలీసుల దాతృత్వం

-ప్రజలకు స్వచ్ఛజలాన్ని అందించిన రేణిగుంట పోలీసులు

-సీఐ జయ చంద్రకు గ్రామస్తులు కృతజ్ఞత



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): డయేరియా వ్యాప్తి చెందిన గుత్తి వారి పల్లి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన నీటినీ అందించడం కోసం రేణిగుంట పోలీసులు ముందుకు వచ్చి సహాయ హస్తం అందించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సై స్వాతి, సిబ్బందితో కలిసి శనివారం బాధిత గ్రామానికి నీటి ట్యాంకర్లను పంపించారు. ఈ నీటి ట్యాంకర్లను పోలీసులు స్వయంగా గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు పంపిణీ చేశారు. కలుషిత నీరు కారణంగా డయోరియా వ్యాప్తి చెందకుండా చూడాలన్న ఉద్దేశ్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు సీఐ జయచంద్ర తెలిపారు. గ్రామస్తులు పోలీసుల సహకారాన్ని అభినందిస్తూ, ఇబ్బందికర సమయంలో అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల్లో పోలీసులు కూడా మనతోపాటు ఉన్నారన్న నమ్మకం కలిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

## గణేష్ మహారాజ్ నిమజ్జన కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ నాయకులు వీరమల్లు కార్తీక్



గుంటూరు జిల్లా, (శుభోదయం న్యూస్): గుంటూరు జిల్లా తెనాలి మండలం, కొలకలూరు గ్రామంలో " కౌండిన్య యుత్ గౌడ సంఘం ఆద్వర్యంలో " ఎంపీటీసీ-1 వీరమల్లు కార్తికేయ గౌడ్ దేవిక గౌడ్, చింత నాగరాజు గౌడ్ మరియు గౌడ యువత అధ్యక్షుతన వినాయక విగ్రహం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, కొలకలూరు మాజీ సర్పంచ్ వల్లూరు వరప్రసాద్ రావు , పరిశ రమణ గౌడ్, బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ పాల్గొన్నారు.

## నూతన మండల పార్టీ అధ్యక్షులు బొబ్బి రమేష్ కు మరియు బత్తుల వెంకటాద్రికి శుభాకాంక్షలు తెలియజేసిన బోయిన రాయుడు



సిఎస్పురం, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): సిఎస్పురం మండల నూతన మండల మరియు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన బొబ్బిరి రమేష్ మరియు బత్తుల వెంకటాద్రి ని సిఎస్పురం టిడిపి నాయకులు బోయిన రాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిన మాలకొండయ్య, తోట వెంకటేశ్వర్లు, కాలువ నరసయ్య, రేనాటి నారాయణ, సంగిశెట్టి కిరణ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన పలువు మండలాల మరియు పట్టణ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు






పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా నిమిత్తమైన పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు కు అభినందనలు తెలిపిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు అనంతరం కనిగిరి పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఫిరోజ్ శుభాకాంక్షలు తెలియజేసి తదుపరి సిఎస్పురం మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొబ్బురి రమేష్ మరియు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన బత్తుల వెంకటాద్రి కి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో కావేరి రసూల్, మండ్ల మల్లికార్జున, చిలంకూరు ప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం

**- వైయస్ఆర్‌సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల**

పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని శనివారం ఒక ప్రకటనలో కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. అపారమైన అనుభవం ఉందని చెప్పే చంద్రబాబు 15 ఏళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ అయినా తెచ్చారా అని ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూటిగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక రంగాలను ప్రవేటీకరిస్తోందని, అదేవిధంగా కమీషన్ల కోసమే పీపీపీ పద్ధతిలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించేందుకు క్యాబినెట్ లో నిర్ణయం తీసుకుందని ఆయన మండిపడ్డారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి పేదవాడికి ఆరోగ్య భద్రత కల్పించాలని, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న వైద్య విద్యను దగ్గర చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలో సుమారు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం జగన్ గారికి మంచి పేరు వస్తుందనే మెడికల్ కాలేజీలను ప్రవేటుపరం చేస్తుందని విమర్శించారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మెడికల్ కాలేజీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఈ ఏడాదిన్నర కాలంలో పనులు నత్తనడకన నడుస్తున్నాయని ధ్వజమెత్తారు. 2019 ముందు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం 1054 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తే వైయస్ఆర్‌సీపీ జగనన్న పాలనలో 3,257 వ్యాధులకు దానిని విస్తరించిదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కేవలం 1,000 ఆస్పత్రిల్లో మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తే జగన్ ఆధ్వర్యంలో సుమారు 2,350 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం అందించినట్లు తెలిపారు. కరోనకు కూడా ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం అందించినట్లు చెప్పారు. జగన్ గారు 45 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 13 వేల కోట్లు వెచ్చించి వైద్యం, రూ. 1,500 కోట్ల ఆర్థిక ఆసరా అందించారన్నారు. బాబు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 5 లక్షల వరకు మాత్రమే ఆ లబ్ధి ఇచ్చేదని, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆ లబ్ధిని రూ. 25 లక్షలకు పెంచిందని గుర్తు చేసారు. ఈ రోజు వైద్య విద్యను పేదలకు దూరం చేయాలనే దురుద్దేశంతోనే ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని భావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. వైద్యం



కోసం, వైద్య విద్య కోసం ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర యువతతో కలిసి పెద్దఎత్తున ప్రభుత్వాన్ని నిలదీయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని మార్చుకోకపోతే, ఇది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చారిత్రక తప్పిదంగా నిలిచిపోతుందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో యూరియా కొరత : సిపిఎం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే యూరియా కొరత ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు వలిగొండ సింగిల్ విండో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న రాష్ట్రానికి సక్రమంగా యూరియాను సాధించలేకపోయారని బిజెపి ప్రభుత్వ ముందుచూపులేని అసమర్థత వల్ల యూరియా కొరత సృష్టించబడిందన్నారు రాష్ట్రంలో 1.3 కోట్ల ఎకరాల వ్యవసాయం సాగవుతుందని దీనిలో ప్రధానంగా 60 లక్షల వరకు వరి పంట,50 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.40లక్షలు, కంది 5.10 లక్షలు మిగతా పంటల రైతులు సేద్యం చేస్తున్నారన్నారు దేశంలో మొత్తం 38.79 మిలియన్ టన్నుల యూరియాఅవసరముండగా కేంద్ర ప్రభుత్వం 2025 ఆగస్టు 1 నాటికి 37.2 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయాయి దీంతో యూరియా కొరత తీవ్రంగా ఉందని అన్నారు వ్యవసాయ సీజన్ జూన్ నుండి అక్టోబర్ నాటికి యూరియాను రైతాంగానికి సరిపడా అందించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్ల రైతాంగానికి యూరియా అంధకా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో యూరియా కొరతతో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ 145 రోజుల పని దినాల్లో 85 రోజులు నడిచి ఉత్పత్తి నిలిచిపోయిందని ఈ ప్లాంట్ ద్వారా సంవత్సరానికి 12 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరగాల్సి ఉండగా రాష్ట్ర రైతుల ప్రయోజనాలు తీర్చలేక పోతుందని విమర్శించారు, సక్రమంగా యూరి అందక రైతులు పంట పొలాలను వదిలి యూరియా కోసం క్యూ లైన్ లలో పడి కాపులు కాయాల్సిన పరిస్థితి కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ కంపెనీలు డీలర్లు బ్లాక్ మార్కెట్లో ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులకు అవసరంలేని ఎరువులు ముడిపెట్టి అప్పనంగా లాభాలను గడిస్తున్నారని రైతులను దూసుకు తింటున్నారని కేంద్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే యూరియా కొరత ఏర్పడిందని ఇప్పటికైనా వెంటనే నెల 15 రోజుల కాలంలోయూరియాను సక్రమంగాఅందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడంతో పాటు కాంగ్రెస్ పార్టీ 8 మంది ఎంపీలు పార్లమెంట్లో బిజెపిని నిలదీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, బూడిద మణెమ్మ, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు దయ్యాల మల్లేశం, కందగట్ల సాయిరెడ్డి, వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,చేగురి నగేష్, కొమ్ము స్వామి,పెద్దబోయిన భీమరాజు, బూడిద సైదులు,కోరబోయిన మహేష్, మైసొల్ల నరేందర్, రైతులు చక్రపాణి,గణేష్,నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు



మంగపేట, మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్): దేశ ప్రజల శ్రేయస్సుకోసం నిత్యవసర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి ని తగ్గించిన సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలం బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు బిజెపి పార్టీ ఆఫీసులో భారత ప్రధాని మంత్రి గౌరవ. శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు యర్రంగారి వీరన్ కుమార్, బి జె వై ఎం మండల అధ్యక్షులు మూతి రవి, మండల కార్యదర్శిలు గుండాల రోహిత్ కుమార్, ఇస్లాత్ శివకుమార్, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు బడే జగన్మోహన్, బట్ట బాబురావు, కున్నం వెంకటరెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ నగర్ లడ్డును వేలం పాటలో దక్కించుకున్న కర్క నాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 06 : మూసాపేట్ అంబేద్కర్ నగర్ లో ఈరోజు జరిగిన లడ్డు వేలం పాటలో లడ్డు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్క నాగరాజు పాటలో పాల్గొని వినాయకుడి లడ్డు ను 11,118 రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు కర్క నాగరాజు ను శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్య, కర్క డాకయ్య, కర్క రమేష్, కర్క ప్రవీణ్ కుమార్, కర్కతేజశ్రీ, కర్క మహేష్, రమేష్ పాటిల్, భరత్, శివ, కర్క జితేందర్, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ లో యూరియా అమ్మేవారిని కఠినంగా శిక్షించాలి- భాజపా



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఫెర్టిలైజర్స్ షాప్ యాజమాన్యాలు కుమ్మక్కై యధేచ్ఛగా యూరియాని రైతులకు బ్లాక్ లో అమ్ముకుంటున్నారని, రైతులను మోసం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ధరకే రైతులకు అమ్మాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేడు వలిగొండ మండల కేంద్రంలో రఘురామ ట్రేడర్స్ దుకాణంకి వ్యవసాయ అధికారిని వెంట తీసుకుని వెళ్లి ఆ షాప్ యాజమాన్యంతో మాట్లాడి బ్లాక్ లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రైతులకు,పేదలకు, మహిళలకు ఉపయోగపడే వస్తువుల పైన జీఎస్టీ వస్తు పన్ను తగ్గింపుకు హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సుదర్శన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనపరంగా పేద ప్రజలకు వారి స్థితిగతులకు అనుగుణంగా పరిపాలన సాగించడం, ఈ దేశ ఆర్థిక పురోగతికి నిదర్శనం. రైతులు, విద్యార్థులు, గృహ ఉపకరణాలు , మహిళలు వాడే కుట్టుమిషన్లు, యంత్రాల పైన పన్ను తగ్గించి వారు ఆర్థికంగా ఎదుగుటకు ఈ తగ్గించిన పన్ను చాలా వాళ్ళ ఎదుగుదలకు , మరియు వాళ్ళ జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. ఇటీవల ఎరుకల సంఘంరాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన అరూరు గ్రామానికి చెందిన బోధుగుల భాగ్యమ్మని మండల శాఖ నుండి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి, సిఎన్ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,బంధారపు రాములు,కందుల తానేష, మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రామనర్స్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి, బోడిగి ఆనంద్, మండల నాయకులు రావుల పద్మా రెడ్డి,ఆవుల శీను,లోడే,లింగస్వామి,గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, రేగురి అమరేందర్, ఎదురు గట్లవెంకటేశం, పల్లెర్ల నరసింహ, బోధుగుల భాగ్యమ్మ , మందడి రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, కొత్త రామ చంద్రం, మాటూరు పెద్ద కిట్టు, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రేగుశ్రీధర్, జనార్దన్ రెడ్డి, వేనురెడ్డి, రాజేశ్వర చారి , రామకృష్ణ, లాలయ్య, లింగస్వామి, రమేష్, సైదులు రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,కార్యకర్తలునాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీల ముసాయిదా ఓటర్ లిస్టు జాబితా విడుదల



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ఎంపీటీసీల ముసాయిదా ఓటర్ లిస్టు జాబితాను కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ఉంచినట్లు వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుపై వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశం

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని బాపట్ల ఎన్జీవో హోమ్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యవర్గ సమావేశము మరియు జిల్లా నూతన కమిటీ ఎన్నికవ్వడం జరిగినది ఈ ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్ల శ్రీనివాస్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా విహెచ్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిముట్టి కిరణ్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరు వందనం ఎమ్మెస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీనరసింహ మాదిగ పాల్గొన్నారు బాపట్ల జిల్లా విహెచ్పిఎస్ మహిళా అధ్యక్షురాలుగా పృథ్వి సుజాత ఉపాధ్యక్షురాలుగా %౦ఎ% కరిమున్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షురాలుగా పార్ధు లక్ష్మి విహెచ్ఎస్ జిల్లా అధ్యక్షులుగా నందమూడీ శ్రీనివాసరావు అధికార ప్రతినిధిగా మహమ్మద్ షాలి బిగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోకి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎం వెంకటేశ్వర్ రెడ్డి వీ రవి మొదలగువారు ఎన్నికయ్యారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా ఎస్ ఐ నవీన్ కుమార్

పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): పోలీస్ అధికారులు ఉద్యోగ నిర్వహణలో కఠినంగా ఉంటారని పేరున్నప్పటికీ, ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో ముందుంటామని వేలేరుపాడు ఎస్ఐ నవీన్ కుమార్ మరోసారి నిరూపించారు. ది.,05.09.2025 సాయంత్రం జామున వేలేరుపాడు మండలం రేపాకగొమ్ము గ్రామంలో ప్రమాదవశాత్తు తెల్లం భాయమ్మ తాటకిల్లు పూర్తిగా దగ్ధమైంది. సర్వం కోల్పోయిన తెల్లం బాయమ్మ కు వేలేరుపాడు ఎస్ ఐ నవీన్ కుమార్ సిబ్బంది పరమేష్ నిత్యవసర సరుకులు అందజేశారు. పోలీసులు చేసిన ఈ తక్షణ సహాయానికి ప్రజలు వారిని అభినందించారు. ఈ సంఘటన ప్రజలకు మరియు పోలీసులకు మధ్య ఉన్న సంబంధాన్ని మరింత బలపరుస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసేవారే కాదని, సామాజిక బాధ్యత కలిగిన మానవతావాదులు అని మరోసారి నిరూపించు కున్నారు.



# లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలి

## -విద్యార్థులకు ప్రధాన ఆయుధం వారి మైండ్ సెట్ మాత్రమే

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):ఏలూరు జిల్లా చింతలపూడి గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మరియు అయన సతీమణి విజయ సొంగా అనంతరం వక్తలు మాట్లాడారు, విద్యార్డులు నృత్య రూపకం ద్వారా టీచర్ వాల్యూ గురించి చూపించారు,విజయ సొంగా మరియు శాసన సభ్యులు కలసి విద్యార్థుల కు నోట్ బుక్స్ పంపిణి చేశారు,ఉత్తమ ఉపాధ్యాయులకు రోషన్ కుమార్ దంపతులకు సన్మానం చేశారు. ఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని శాసన సభ్యులు తెలియ జేశారు. ఉన్నత ఆశయాలతో ముందుకు సాగినప్పుడే విద్యార్థి జీవితం సంతోషం గా ఉంటుంది,.ఉపాధ్యాయులు అందరూ కలసి శాసన సభ్యుల వారి దంపతులకు సన్మానం చేశారు,కార్యక్రమ అనంతరం విద్యార్థులు శాసన సభ్యుల వారి దంపతులతో సెల్ఫీ లు దిగారు, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,



# గ్రామపంచాయతీ కార్మికులుకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి : సిఐటియు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలిఅని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి తూర్కపల్లిసురేందర్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డిప్రభుత్వండిమాండ్ చేశారు. శుక్రవారం వలిగొండవ్యవసాయమార్కెట్ యార్డ్ లో గ్రామ పంచాయతీ యూనియన్ మండలకమిటీ సమావేశం మండలఅధ్యక్షులు,కొండే,నర్సింహా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంలు మారుతున్న గ్రామ పంచాయతీ కార్మికులబ్రతుకులో మార్పు రావటం లేద నివిమర్శించారు. ప్రభుత్వం కార్మికులకుఇచ్చేచాలిచాలనివేతనం రెగ్యులర్ ఇవ్వకుండా నెలలు తరబడి పెండింగ్ లో పెట్టడం ఏమిటని ప్రభుత్వంను ప్రశ్నించారు. ఈ సమావేశం సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు బందెల,బిక్షం,గడ్డం ఈశ్వర్ లు మాట్లాడుతూ రోజు వారి పనిలో భాగంగా పని ప్రదేశంలో ప్రమాదలకు గురై, అనారోగ్యల కు గురై చనిపోతే ప్రభుత్వం కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ఇవ్వకుండా చావులకు10,000రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కుంటుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులు కు రిటెడ్ బెనిఫిట్స్ కల్పించి, ప్రతి కార్మికునికి ప్రమాదబీమా10 లక్షల రూపాయలు కల్పిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు ఎడవెల్లి. ఎల్లమ్మయ్య, ఉక్కుర్తి. రాములు, బోడ. వెంకటేశం, చేరకు. జంగయ్య, స్వామి, మూర్తి, పావురాల. శ్రీను, సాయిలు, యాదగిరి, తాళ్ల సత్తయ్య, శంకర్, అంజమ్మ, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా నిరాడంబరంగా సరితమ్మ జన్మదిన వేడుకలు



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ జన్మదినం పురస్కరించుకొని జమ్మిచేడు జమ్ములమ్మ అమ్మవారి ఆలయంలో దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ సీనియర్,యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ హాజరై కేక్ కటింగ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో సరిత తిరుపతయ్య దళం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన కార్యక్రమం ప్రారంభించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.మొత్తం 117 యూనిట్ల రక్తం సేకరించడం జరిగింది.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు కాంగ్రెస్ పార్టీ సరితమ్మ జన్మదిన సందర్భంగా 23వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ డిటిడిసి అనిత నర్సింహులు అధ్వర్యంలో రోగులకు ఏర్పాటు అన్నదాన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ హాజరై ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ జన్మదిన సందర్భంగా జిల్లా,తాలుకా,పట్టణ, మండల,గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, యువజన, మహిళా, విద్యార్థి విభాగాల



వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషిలు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు,పూల మొక్కలు బహుకరించి సరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్,భాస్కర్ యాదవ్,జమ్మిచేడు ఆనంద్,డిటిడిసి నర్సింహులు, ధరూర్ రవి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, బాలకృష్ణ, డి.ఆర్.శ్రీధర్, పటేల్ శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, మహానంది రెడ్డి, ప్రకాశ్,ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు

# గణనాథుడి రూ. 1,51,000 పలికిన లడ్డు



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 06, (శుభోదయం న్యూస్): నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి లడ్డూ వేలం నిర్వహించడం జరిగింది కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద ఏడిగి గ్రామంలోని మున్నూరు కాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో లడ్డు రూ.. 151000/- పలికినట్లు మండప నిర్వహకులు మున్నూరు కాపు కుల బాంధవులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం గణేష్ నిమజ్జనం వేడుకల్లో భాగంగా మున్నూరు కాపు గణేష్ మండపంలో ప్రతిష్ఠించిన గణేశు ని విగ్రహం వద్ద ఉన్న లడ్డుకు వేలంపాట నిర్వహించారు. పోటా పోటీగా వేలంపాటలో పాల్గొన్న భక్తులు చివరకు రూ.1,51,000 రూపాయలకు పెద్ద ఏడిగి గ్రామానికి చెందిన సుంకరివార్ అశోక్ లడ్డును దక్కించుకోగా... రెండవ (చిన్న) లడ్డును అపాసివార్ గంగారం రూ. 40 వేలకు కైవసం చేసుకున్నట్లు మున్నూరు కాపు గణేష్ మండలి నిర్వాహకులు పేర్కొన్నారు.

# సింగరేణిలో అక్టోబర్ 3న దసరా సెలవు ప్రకటించాలి

**ఐ కృష్ణ కార్యనిర్వాహక అధ్యక్షులు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు)**




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):ఈసారి అక్టోబర్ 2. న గాంధీ జయంతి నాడే దసరా పండుగ రావడం ఆ రోజున అందరు అహింస దినం పాటిస్తారు. అదే రోజు దసరా పండగ కావడం వలన కార్మికులు వారి కుటుంబాలు దసరా పండుగ ను జరుపుకోవడం కుదరదు ఎందుకంటే గాంధీ జయంతి రోజున మాంస విక్రయాలు ఇతర పద్ధతులు జరగవు కాబట్టి దసరా పండగ సెలవును మరుసటి రోజు మూడవ తారీకున ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) విజ్ఞప్తి చేస్తుంది.దసరా పండగ అంటేనే సింగరేణిలో కార్మికులు కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున జరుపుకునే పండగ కాబట్టి అనుకోకుండా గాంధీ జయంతి నాడే దసరా పండగ రావడం రెండు ఒకే రోజు రావడం వలన కార్మిక కుటుంబాలు పండగను ఘనంగా జరుపుకోలేక పోతారు.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సింగరేణి పరిశ్రమ లో అమలులో ఉన్న సాంప్రదాయాలను పరిగణంలోకి తీసుకొని కార్మిక కుటుంబాల పరిస్థితులను అర్థం చేసుకొని ప్రత్యామ్నాయ సెలవుకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. అలాగే కార్మికులు ఎదిరి చూస్తున్న సింగరేణిలో వార్షిక లాభాలు వాటా 40% శాతం, దీపావళి బోనస్,పండగ అడ్వాన్స్ ఈనెల 15. లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు.



# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈఓ

సంగెం సెప్టెంబర్ 6 (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిని మండల విద్యాశాఖ అధికారి రాము ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న పాఠశాల ఉపాధ్యాయిని నాగబెల్లి మంజులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. మంజులతోపాటు ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 మంది ఉపాధ్యాయులను ఎంఈఓ ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఎన్ అంజువర్ధన్ రెడ్డి పిజిహెచ్ఎం లోహిత, వి కొమురయ్య, బి బాబురావు, కే వాసుదేవ రెడ్డి,రామచంద్రం,ఎస్ సుస్మిత, కే నీలిమ కేజీబీవీ, ఎస్ విజయ, పి రవీందర్, కరిమున్నీసా బేగం, వి ఎం రమాదేవి, ఎస్ భావన, డాక్టర్ కిషోర్ బాయ్ రెడ్డి, పి ప్రవీణ్ కుమార్, ఎం జానా వీరితోపాటు రవిచంద్ర హై స్కూల్ కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి ప్రధానోపాధ్యాయురాలు విజయ, కాట్రపల్లి పదోనోపాధ్యాయుడు, షాపూర్ ప్రధానోపాధ్యాయుడు, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో తీవ్ర కుక్కల బెడద



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రంలో కుక్కల బెడద తో తీవ్రమైన సమస్యలను పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్నట్టు రాత్రి పూట బయటకి రావాలన్న జంకుతునట్టు చిన్న పిల్లలకి వృద్ధులు బయటకు రావాలంటే జంకుతున్నారు. వెంటనే కుక్కల సమస్య తీర్చాలని బీర్కూర్ ఎమ్మార్వో భుజంగరావు కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల కార్యదర్శి యోగి, ఉపాధ్యక్షులు కార్యకర్తలు వడ్ల బసవరాజు సీనియర్ నాయకులు బీరుగొండ కార్యకర్తలు గజేందర్, జగదీష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించినట్టు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాల రమేష్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రోత్సహించడానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకం చేసుకొని ప్రశంస పత్రలతో గురుకుల పాఠశాల వేదికగా ఘనంగా కార్యక్రమం తెలిపారు ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్ గారు,ట్రెజరర్ మేకల గాలయ్య గారు, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్ గారు,సీనియర్ లయన్స్ సభ్యులు రషిద్ గారు,మేకల విఠల్ సార్ గారు,కిశోర్ సార్ గారు,దత్తు బాబు గారు, మరియు లయన్స్ సభ్యులు సాయి కృష్ణా గారు,కార్తీక్ పటేల్ గారు,మరియు గ్రామ పెద్దలు మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివ కుమార్ సర్ గారు మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# గద్వాల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించిన మంత్రులు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గద్వాల పట్టణ సమీపంలోని దౌదర్పల్లి దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను మంత్రులు జూపల్లి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నట్లు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

గత పది సంవత్సరాలలో నిరుపేదలకు ఇల్లు కట్టించాలని తపన ఆనాటి ప్రభుత్వానికి లేదని ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల మందికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 9 కోట్లు మంజూరు చేశామని వాటి ద్వారా ఇల్లు నిర్మించుకుంటారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని తలంపుతో వారికి అనేక విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

# గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువత!!



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువత ధరూర్ రవి రమేష్ వెంకటేష్ నాగరాజు స్వామి పూల మొక్క మరియు నోట్ బుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం ఆమె ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండా లని ఇటువంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని మనసారా ఆ భగవంతుని కోరుతూ.. జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ రవి రమేష్ వెంకటేష్. స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... కొండాపురం సీనియర్ నాయకులు యువకులు



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ జన్మదిన సందర్భంగా శనివారం కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని నోట్ బుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పద్మ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహానంది రెడ్డి కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సి నరేష్ కొండాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డే వెంకట్ రాములు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన వేడుక...!!



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల్ నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు శనివారం కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : కేటి దొడ్డి మండలం నుంచి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు తీసుకున్న ఉపాధ్యాయుల కు శుభాకాంక్షలు తెలియజేశారు అదే విదంగా కేటి దొడ్డి మండల విద్యాశాఖ తరపు నుంచి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ఉత్తమ అవార్డు అందుకున్నందుకు ఉపాధ్యాయులకు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఉపాధ్యాయులు ఇంకా ఎన్నో అవార్డులు అందుకోవాలని ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు పిల్లలతో మమేకమై విద్యతోపాటు ఆట పాటలతో విద్యార్థులకు విద్యా అందించాలి అని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విజయ్ భాస్కర్, భాస్కర్, రాఘవేంద్ర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీ ఆర్ పి యుగంధర్, శివరాజ్ పాల్గొన్నారు...!!

# పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు

## -స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడుతారు

## -రామగుండం మాజీ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్





గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం..గత ఎన్నికల్లో అభయ హస్తం పేరిట హామిలనిచ్చి అధికారంలోకి వచ్చినా తర్వాత హామిలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది రెవంత్ రెడ్డి సర్కారు... కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న తెలంగాణ రైతాగాం కాంగ్రెస్ పాలనలో అరిగొస పడుతున్నారు. యూరియా కోసం నానా కష్టాలు పడుతున్న పరిస్దితి తెలంగాణ రాష్ట్రంలో నెలకోంది. యావత్ తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ పాలన కోరుతున్నరని, మళ్లీ కేసీఆర్ సిఎం గా అయుతేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నరని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో పాలకుర్తి మండలం తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరిమట్ల పెద్ద మల్లేశం నెరిమట్లశ్రీనివాస్ నెరిమట్ల రాయపోషం మిట్ట రాజయ్య తీగల స్వామి బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. ఎన్నికల ముందు 420 హామిలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న హామిలను నేరవెర్చడంలో విఫలం అయ్యారన్నారు. కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్న రైతాంగాం కాంగ్రెస్ పరిపాలన లో అరిగోస పడుతున్నరని యూరియా కోసం రోడ్లపైకి రైతుకు రావాలసిన దుస్దితి ఎర్పాడిందన్నారు. రెవంత్ సర్కార్ రైతులను కన్నీరు పెట్టిస్తున్నరని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు వెడల్పు పేరిట కక్షసాధింపు చర్యలను స్దానిక ఎమ్మెల్యే చేస్తున్నరన్నారు.క్వాటర్లు ,కట్టడాలు, చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చడం తప్ప ఇక్కడ చేసింది ఏమి లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ప్రజల మౌళిక వసతుల కోసం 100 కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని చెప్పారు. కేసీఆర్ గారి పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందన్నారు. స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు చరమగీతం పడు తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్కల కోమురయ్య, బండి శ్రీనివాస్,నారాయణదాసు మారుతి, బండి శ్రీనివాస్, చెలకపల్లి శ్రీనివాస్, రాజన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో గల్లంతైన యువకుని కుటుంబ సభ్యులను ఓదార్చిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): వినాయక నిమర్జనం కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజున గోదావరిలో గల్లంతైన రాజు అనే యువకుడు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఎంతో ఉత్సాహంగా గణపతి నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం చేసే సమయంలో రామగుండం నివాసి రాజు అనే యువకుడు దురదృష్టవశాత్తు గోదావరిలో పడిపోవడం చాలా బాధాకరం మున్సిపల్



సింగరేణి పోలీస్ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నప్పటికీ జరగడం చాలా బాధాకరం.. ఇప్పటికీ అతని ఆచూకీ వెతకడం కోసం ప్రత్యేక పడవలతో పాటు,గజ ఈతగాళ్లతో గోదావరి అంతా గాలింపు చర్యలు చేపట్టామని, అతని ఆచూకీ లభించే వరకు అధికారులందరూ ఇక్కడే ఉండి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, అదేవిధంగా ఇలా జరగడం చాలా దురదృష్ట కరమని, అతని కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి, ఓదార్చడం జరిగిందని,నా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కుంటామని భరోసా కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట పోలీస్, మున్సిపల్, సింగరేణి అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# జర్నలిస్ట్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## -నందిగామ ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం

## -టీడబ్ల్యూజేఎఫ్ మెదక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లొడ్డి కృష్ణ

పాపన్నపేట సెప్టెంబర్ 06 (శుభోదయం న్యూస్): నందిగామ మండలంలో ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ సందీప్‌పై జరిగిన దాడిని టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర గౌడ్, నరేష్ తీవ్రంగా ఖండించారు.రాఘవేంద్ర గౌడ్, నరేష్ తెలిపారు, "జర్నలిస్టులపై దాడులు చేయడం సరైనది కాదు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సందీప్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయడం అసహ్యకరమైనది".వారు మరోసారి పేర్కొన్నారు, "ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా మాట్లాడి పరిష్కరించాలి. ఇలాంటి దాడులు హేయమైనవి.



దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఈ విధమైన ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి".డివిజన్ నాయకులు మీడియా స్వాతంత్ర్యం మరియు జర్నలిస్టుల భద్రత పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు తగినంతగా ఉండాలని, ఇలాంటి ఘటనలను నిలువరాదు కచ్చితమైన చర్యలు అవసరమని డిమాండ్ చేశారు.

# వలిగొండలో ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి వర్ధంతి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర సాధన కోసం ప్రతి గ్రామం తిరిగి ఉద్యమాన్ని ఉధృతం చేసి గ్రామాలలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందిన స్వర్గీయ మలిదశ ఉద్యమకారుడుజిట్టా బాలకృష్ణారెడ్డి ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమాన సంఘాలు ఉద్యమ సంఘాలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్,పడమటి దామోదర్ రెడ్డి రాపోలు సుదర్శన్,బడుగు సత్యనారాయణ మలిదశ ఉద్యమకారుడు సంఘీశెట్టి క్రిస్టఫర్ కంకల కిష్టయ్య, చిలుగురి సత్తిరెడ్డి బత్తిని సత్యనారాయణ పలుసం రాజు పబ్బు స్వామి సమ్మద్,బొల్లు శీను కూర వెంకన్న లగ్గోని వెంకటేశం నానంచర్ల రమేష్,ఐటి పాముల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఆర్. ఎఫ్. సి. ఎల్ టౌన్ షిప్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు






రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్.ఎఫ్.సి. ఎల్ టౌన్ షిప్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో డాఎం సర్వేపల్లి రాధాక్షష్ణన్ జయంతిని పురస్కరించుకొని స్వయం పరిపాలనా దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక పాత్ర వేషధారణలో స్వయంగా విద్యార్థులకు బోధనా తరగతులు నిర్వహించటం జరిగింది. అనంతరం సమావేశ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఎటువంటి కష్టాలను ఎదుర్కొని పిల్లలను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా వారి జీవితాలను త్యాగం చేస్తున్నారని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రవి కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు మొక్కల లాంటివారిని ఆ మొక్కలను మహావృక్షలుగా ఎదిగేందుకు కృషిచేసే తోటమాలులే ఉపాధ్యాయులని, పాఠశాలలు కర్మాగారాలని, దేశ భవిష్యతను గొప్ప తీర్చిదిద్దేందుకు కావాల్సిన వ్యక్తులను తయారుచేసే సంస్థలని, పాఠశాల విద్యార్థులకు రెండవ గ్రహము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రమేష్', 'సి' బ్యాచ్ బాధ్యులు ప్రశాంతి, ప్రైమరీ బాధ్యులు సౌజన్య, వనజ, అధ్యాపకం బృందం. విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేశారు. ఉపాధ్యాయులు సమాజానికి జ్ఞానాన్ని పంచే మార్గదర్శకులు అని వారు విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా, నైతిక విలువలు, మంచి అలవాట్లు, జీవితా దర్శాలను నేర్పుతారనీ, వారి ప్రేమ, ఓర్పు, స్ఫూర్తి ద్వారా విద్యార్థుల జీవితాలు రూపుదిద్దుకుంటాయి అని ఉపాధ్యాయునిగా ఉండటం ఒక గొప్ప బాధ్యత, ఇది సమాజానికి చాలా ముఖ్యమైనది అని ఈ రోజు ప్రిన్సిపాల్ గా బాధ్యత నిర్వహించిన దేవ కార్తీక్ అన్నాడు..విద్యార్థులు ఉపాధ్యాలుగా తమ బాధ్యతలు నిర్వర్తించారు.

# నీలం మధు సహకారం.. ఫలించిన మత్స్యకారుల పోరాటం



జిన్నారం :( శుభోదయం న్యూస్)
జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల, దాదిగూడెం ప్రజల పరస్పర అవగాహనతో పాటు నీలం మధు సంపూర్ణ సహకారంతో దాదిగూడెంకు నూతన మత్స్య సహకార సంఘం ఏర్పడింది. దీనితో పాటు ఊట్ల నుంచి దాదిగూడెం మత్స్యకారులకు చేపల పెంపకానికి ఐదు కుంటలను కేటాయిస్తూ ప్రభుత్వం ప్రొసీడింగ్స్ జారీ చేసింది. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ వార్డు ఎన్ఎమ్ఆర్ క్యాంపు కార్యాలయంలో నీలం మధు గ్రామస్తులకు ప్రొసీడింగ్స్ కాపీని అందజేశారు.ప్రభుత్వ నిర్ణయం పై సంతోషం వ్యక్తం చేసిన మత్స్యకారులు నీలం మధును ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ నీలం మధు సహకార సంఘం సభ్యులకు ఇలాగే కొనసాగాలని కోరారు.ఏళ్ల తరబడి సాగిన మత్స్యకారుల పోరాటానికి ఎట్టకేలకు విజయ ఫలితం లభించింది.ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దాదిగూడెం అధ్యక్షుడు దాది రమేష్, మత్స్యకారులు మోతె కృష్ణ, ఆంజనేయులు, కృష్ణ, భాస్కర్, మధు, నర్సింగ్ రావు, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో ఘనంగా అమ్మవారి పల్లకీ సేవ



పాపన్నపేట ప్రతినిధి సెప్టెంబర్ 06 (శుభోదయం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించి ఏడుపాయల పురమాద వీధుల్లో శోభాయాత్ర కన్నుల పండువగా కొనసాగింది. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, పల్లె సాయిబాబా,నరేష్, మహేష్,రాజు,యాదగిరి తదితర భక్తులు పాల్గొన్నారు

# జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్



రామగుండం మండలం,రిపోర్టర్– (శుభోదయం న్యూస్):గోదావరిఖని శ్రామిక భవన్లో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ హాజరైనారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని పెండింగ్లో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు అలాగే గోదావరిఖని పట్టణ కేంద్రంలో సెప్టెంబర్ 15 16 తేదీలలో ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించ బోతున్నారని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలపై చర్చించ బోతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను జయప్రదాని కై విద్యార్థులు, మేధావులు,విద్యావంతులు అభ్యుదయ వాదులు, హార్దిక , ఆర్థిక సహకారాలు అందించి ఈ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ నాయకులు రాజుకుమార్, శివ, శశివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జిన్నారం : (శుభోదయం న్యూస్)
జిన్నారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండల కేంద్రంలో జిఎస్టి పన్ను తగ్గింపును పురస్కరించుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి విచ్చేసి జీఎస్టీ పన్ను తగ్గించడం చాలా సంతోషం మధ్యతరగతి వారికి శుభ సూచకం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వంగేటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్, నల్లగండ్ల అశోక్ కుమార్ మద్దూరి రాజు కమ్మరి కృష్ణ సిహెచ్ వెంకటేష్ దుబ్బ శ్రీనివాస్ కొండరాజు గడ్డం ఆంజనేయులు షాడో రాము కొరివి రమేష్ ఈ రాజు అశోక్ వెంకటేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కిష్టారెడ్డిపేట్ రెయిన్బో మేడోస్ కాలనీలో ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు అక్రమ పద్ధతిలో స్వాధీనం చేసుకున్నారు

అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)
కిష్టారెడ్డిపేట్ గ్రామం రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి రక్షణ లో కాలనీ వాసులు.

అమీన్పూర్ మండలంలోని కిష్టారెడ్డిపేట్ గ్రామ పరిధి, రెయిన్బో కాలనీ సర్వే నంబర్లు 208, 210లో గల 1.06 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు భూకబ్జాదారులు అక్రమ పద్ధతుల్లో స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈరోజు కొందరు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి, ప్రభుత్వ భూమిని తాము కొనుగోలు చేశామని చెబుతూ సర్వే నంబర్ 201లో 10 గుంటల భూమి కొనుగోలు చేశామని చెప్పి, వాస్తవానికి 208, 210 నంబర్ల ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి బోరు వేయడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని గుర్తించిన రెయిన్బో కాలనీ వాసులు వెంటనే అడ్డుకుని, అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ కి సమాచారం అందించారు. ఆయన తక్షణమే స్పందించి తహసీల్దార్‌తో మాట్లాడి, అక్కడికి వచ్చిన బోర్ మిషన్‌ను నిలిపివేయించి వెనక్కి పంపించారు.

ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జాలు చేసే ఈ ధోరణి ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇందులో భాగంగా తహసీల్దార్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ ఘటనలో కిష్టారెడ్డిపేట్ రెయిన్బో మెడోస్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ భూమిని రక్షించడంలో తనతో పాటు పాత్ర పోషించారు ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని ఈ ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తున్నాను. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. ఇందులో రెయిన్బో కాలనీ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, వైస్




ప్రెసిడెంట్ వేణు, జనరల్ సెక్రెటరీ శ్రీధర్, విశ్వనాథం,కృష్ణ, అనిల్, కాశినాదం, అనిల్ యస్, సాయిరాం, సుజన్, ప్రవీణ్, అఖిల్, రాహుల్, సతీష్, ప్రకాష్, బాలాజీ, అమీన్పూర్ బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాజపా యువమోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్ మరియు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8 న ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి

**-మాలమహానాడు పిలుపు**

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండల మాల సోదర సోదరీమణులు అందరూ ములుగు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చిన ములుగు జిల్లామంగపేట మండలం తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్తెలంగాణ ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో

ములుగు జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలన్నీ ముట్టడించడానికి జిల్లాలో మాలలు అందరూ కదిలి రావాలిరోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది

రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కి తగ్గించాలిలి

గో నంబర్ 99 ని తక్షణమే సవరించాలి మాలల ఉనికికి ప్రమాదంగా మారిన జీవో 99 ప్రతులను క్యాంప్ కార్యాలయం ముందు కాల్చివేయండిఅసెంబ్లీలో ఎందుకు మాలలకు జరుగుతున్న అన్యాయం పై మాల ఏం మంత్రులు ఎమ్మెల్యేలు ఎందుకుమాట్లాడరు

మాల దాని అనుబంధ కులాల విద్యార్థులు విద్యా, ఉద్యోగ సీట్లల్లో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు యస్సీ వర్గీకరణ, గో 99 పాపం లో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉంది అందుకే ముట్టడి

గో 99 సవరించే వరకు పోరాటం ఆగదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడులి మాలల పై కుట్రలు చేస్తే పాతాళంలోకి తొక్కుతాం, ఖబర్దార్ తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు ఇచ్చిన పిలుపుమేరకు ములుగు జిల్లాలో ఉన్న మాల సోదరీ సోదరులందరూ ప్రతి మండలం ప్రతి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలానికి ముట్టడిగా రావాల్సిందిగా తెలంగాణ మాల మహానాడు మంగపేట మండలం అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్ పిలుపునిచ్చారు

మంగపేట మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురదృష్టకరం అని అన్నారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి వాళ్లకు తీరని అన్యాయం చేశారు, అంతేకాకుండా జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు, రోస్టర్ పాయింట్ 22 నుండి 1పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు, ఈ విషయం పట్ల మాల ప్రజాపతినిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు, మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని



నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున 119 ములుగు నియోజకవర్గాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయన్నీ ముట్టడిస్తున్నామని ప్రకటించారు. క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని కోరారు. మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా ఎన్ని కుట్రలు చేసినా వారిని పాతాళంలోకి తొక్కి వేస్తామని హెచ్చరించారు

# మాసానిగూడ హనుమాన్ మందిరం గణేషుని నిమజ్జనం కార్యక్రమం

## -7,20,000 వేళకు కైవసం చేసుకున్న మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం

శంకర్ పల్లి, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని మాసాని గూడ గ్రామంలో హనుమాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన బొజ్జ గణపయ్యకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కురుమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాల ప్రకారం పండుగలను జరుపుకోవడం మనందరి బాధ్యత. అని అన్నారు. అనంతరం హనుమాన్ మందిరం ఆధ్వర్యంలో



నిర్వహించిన వినాయకుని లడ్డువేలం పాటలో పాల్గొని (7,20,000/- )రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్న మాసాని కూడా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్.

# చెరువుల్లో గంబూసియా చేపలు



పలమనేరు, సెప్టెంబర్, 6 :
దోమల నివారణకు చెరువుల్లో గంబూసియా చేప పిల్లలు వదిలినట్లు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని నీళ్ల కుంట చెరువు, బొమ్మిదొడ్డి చెరువుల్లో వైద్య సిబ్బంది గంబూషియా చేపపిల్లలను వదిలారు. అదేవిదంగా పలమనేరు టౌన్ మరియు రూరల్ మండలం మరియు గంగవరం మరియు బైరెడ్డిపల్లి మండలంలోని చెరువుల నందుగంబూషియా చేపపిల్లలను వదిలారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... మురుగునీటిలో దోమల లార్వా పెరగకుండా గంబూ షియా చేపలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా మూడోసారి లడ్డూ కైవసం చేసుకున్న బాలగౌని సాయిచరణ్ గౌడ్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)
పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఉన్న శ్రీ సిద్ధి వినాయక దేవాలయం గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా గణనాథుడి లడ్డూ వేలం పాట జరిగింది. మూడోసారి ఈ లడ్డూను పటాన్చెరు బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ సొంతం చేసుకున్నారు. ఇక్కడి లడ్డూను సాయిచరణ్ గౌడ్ 2023లో 3,50,000/- సొంతం చేసుకోగా, గత ఏడాది 6,25,000/- సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది మూడోసారి లడ్డూను 7,00,000/- లక్షలకు సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి లడ్డూ వరుసగా మూడోసారి మా కుటుంబానికి దక్కడం మా అదృష్టం. ఇది స్వామివారి ఆశీర్వాదంగా భావిస్తున్నాం అని అన్నారు. ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ సాయిచరణ్ గౌడ్ కుటుంబంపై ఎల్లప్పుడూ గణనాథుడి కృప ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు



# ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

## రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో లావణ్య , ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవం



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 6:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలో గణేష్ వినాయక నిమజ్జన కార్యక్రమం నిన్న సాయంత్రం నుండి ప్రారంభమై శనివారం వరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్,మేనేజర్ రఘువరన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల త్రాగునీటి సదుపాయాలను కల్పించారు. నిమజ్జనం కోసం క్రేన్‌లు,విద్యుత్ అలంకరణలు,స్విమ్మర్లు, ఫైర్ ఇంజన్,హెల్త్ శాఖ సిబ్బంది,పోలీసులు,రెవెన్యూ అధికారులు పాల్గొని భద్రతా ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా నిమజ్జన కార్యక్రమం సర్వాయి కుంట చెరువులో పూర్తి చేసుకునేలా ఈ సంవత్సరం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం మీద మున్సిపాలిటీలో గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,అగ్నిమాపక అధికారులు హెల్త్ అధికారులు పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ కోర్సులకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 6:- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి గాను టెన్త్ ఇంటర్మీడియట్ కోర్సులలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని రెగ్యులర్ విద్యను చదువుకోలేని యువతీ యువకులు,వయోజనులకు ఎంతగానో ఉపయోగపడే సార్వత్రిక విద్యను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎన్.నాగమణి మరియు అసిస్టెంట్.కో ఆర్డినేటర్ కె.గోపాల్ లు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల తేది 7/9/2025 కాగా అపరాధ రుసుంతో కూడిన చివరి తేదీ 8/9/2025 నుండి 20/9/25 వరకు గడువును పొడిగించిందని పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా పూర్తి వివరాల కోసం 9908571019 నెంబర్ కు సంప్రదించాలని తెలియపరచారు

# వైసీపీని వీడి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో. టిడిపి తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ నీరుకట్టు వేణు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో నూతన మండల అధ్యక్షుడు ఎన్నికైన సందర్భంగా బొల్లా నరసింహారావు సమక్షంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిశెట్టి శ్రీనివాసులు, కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న తూర్పు కట్టకిందపల్లి సర్పంచ్ నీరుకట్టు వేణు మరియు తండ్రిగారు నీరుకట్టు శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు టిడిపిలో చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాగటిల మోహన్ రావు, కోవూరి మాధవరావు, కిరణ్, జనసేన నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, తూర్పు కట్ట కింద పల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.